కమనీయం సీతారాముల కల్యాణం

■ కనులారా తిలకించిన భక్తులు ■ రామనామ జపంతో మార్మోగిన ఆలయాలు ■ పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

తాండూరు: సీతారాముల కల్యాణం, సీతారాములకు పట్టు వస్త్రాలు తీసుకుపోతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

తాండూరు, ఏప్రిల్ 17: వేద పండితుల మంత్రోచ్ఛరణలు... మేళ తాళాలు... భక్త జన సందోహం... ఎక్కడ చూసినా శ్రీరామనామ జపం...పచ్చటి తోరణాలతో కూడిన ముత్యాల పందిరిలో సీతారాముల కల్యాణ మహోత్సవం బుధవారం తాండూరు నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగింది. యాలాల మండలం జుంటుపల్లితో పటు తాండూరు పట్టణంలోని ఆదర్శతులసీనగర్ వినాయక దేవాలయం, ఇంద్రానగర్ రాంమందిర్, శ్రీభావిగి భదేశ్వర ఆలయంలోని హనుమాన్ మందిర్, పాత తాండూరు వేంకటేశ్వర దేవాలయం, అయ్యప్ప దేవాలయం, రాఘవేంద్రస్వామి దేవాలయం, మారికాంబ కాలనీలో సీసీఐ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జానకీరాముల వివాహం కన్నుల పండువగా నిర్వహించారు. సీతారాముల విగ్రహా లను భాజాభజంత్రీలతో వైభవంగా ఊరేగించారు. తాండూరు ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు కల్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పానకం వితర ణతో పాటు అన్నదాన కార్యక్రమం చేశారు.

పరిగిలోని బహార్‌పేట్‌లో శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొని పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా పరిగి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పరిగి పట్టణంలోని బహార్‌పేట్ హనుమాన్ మం దిరం, దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద సీతారాముల కల్యాణో త్సవాలు జరిపారు. పరిగి పట్టణంలోని రాముల వారి ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి-ఉమాదేవి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన సీతారాముల వారి కల్యాణోత్సవంలో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరు కాగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం జరిపారు. ఈ ఉత్సవాల్లో వివిధ పార్టీల నాయకులు మారుతీ కిరణ్, ఎస్పీ బాబయ్య, కొప్పుల రఘుమోహన్‌రెడ్డి, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బి.రవికుమార్, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, వెంకటేశ్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

వికారాబాద్: వికారాబాద్ శ్రీ రామ మందిరం, శ్రీ అనంతపద్మనాభస్వామి, శివారెడ్డిపేట మల్లికార్జున స్వామి దేవాలయాల్లో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. అదే విధంగా కోట్‌పల్లి, బంట్వారం, మోమిన్‌పేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా సాగింది. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమం ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్, సిబ్బంది శాంత్‌కుమార్ పాల్గొన్నారు.



పరిగిలోని శ్రీరాముల వారి ఆలయంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

తాండూరు: సీతారాముల కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



తాండూరు: సీతారాముల కల్యాణంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్

పెద్దేముల్:మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతా రామ చంద్రమూర్తుల చల్లని ఆశీర్వాదాలతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండా లని, ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరప్ప, నాయకులు టి.శ్రీనివాస్ రెడ్డి,సంగమేశ్వర్ చారి, మహిపాల్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్‌చారి, వెంకట్‌రెడ్డి, చందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: బొంరాస్‌పేట శ్రీ సంగమేశ్వర భక్త సమాజంలో చలువ పందిళ్ల నీడలో, మంగళవాయిద్యాల నడుమ పురోహితులు జోషి శ్రీనివాస్‌రావు, జోషి సత్యనారాయణరావుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేలాది భక్తులు జగత్ కల్యాణాన్ని చూసి పులకించారు. సాయంత్రం సీతారాములను గ్రామంలోని వీధులగుండా ఊరే గిం చారు. మండలంలోని బురాన్‌పూర్, తుంకిమెట్ల, దుద్యాల, లగచెర్ల గ్రామా ల్లో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణం తరువాత అన్నదానం ఏర్పాటు చేశారు.

పూడూరు: షిరిడీ సాయిమందిరంలో డాక్టర్ ఎ.ఎస్ నారాయణ ఆధ్వర్యంలో మహేశ్వరివిజయ్ కుమార్ దంపతులు కల్యాణం నిర్వహించారు. మంచన్ పల్లి, సోమన్‌గుర్తి,పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాలో కల్యానోత్సవాలు జరిపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేశారు.

కులకచర్ల: కులకచర్ల, చౌడాపూర్ మండల కేం ద్రాల్లో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. కులకచర్ల మండల పరిధిలోని బండ వెల్కిచర్ల పాంబండ శ్రీరామలింగే

వికారాబాద్: అనంతపద్మనాభస్వామి ఆలయంలో

శ్వర స్వామి దేవాలయలంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.

తాండూరు రూరల్: తాండూరు మండలంలోని బెల్కటూర్, కరణ్‌కోట, కోటబాసుపల్లి, నారాయణపూర్ గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. బెల్కటూర్‌లో జరిగిన సీతారాముల కల్యాణోత్సవానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాజరయ్యారు. అదే విధంగా కరణ్‌కోటలో జరిగిన కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. నారాయణపూర్ గ్రామంలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం జరిగింది. భక్తులు అధికంగా విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు.

నవాబుపేట: యెల్లకొండ గ్రామం పుల్లికుంట వద్ద గల షిర్డి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో జరిగిన రాముల వారి కల్యాణానికి సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు రావుగారి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ సినీయర్ నేతలు చిట్టెపు మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ప్రకాశ్, రవీందర్, శేఖర్, ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ఆలయాల చైర్మన్లు హాజరయ్యారు

దోమ: అయినాపూర్ గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి ముస్లింలు హాజరై మత సామరస్యాన్ని, సోదరభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో దోమ మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్యముదిరాజ్,అయినాపూర్ మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ బుగ్గయ్య,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.



దోమ: అయినాపూర్‌లో కల్యాణానికి హాజరైన ముస్లింలు

నవాబుపేట: యెల్లకొండ గ్రామంలో ..

బొంరాస్‌పేట: సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు

వికారాబాద్, ఏప్రిల్17: పట్టణంలోని రామ మందిరంలో బుధవారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

బంజారాల ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కృషి

కందనెల్లి యాడీ బాపుగడ్‌లో పూజలు నిర్వహిస్తున్న రమావత్ సురేందర్ నాయక్

పెద్దేముల్, ఏప్రిల్ 17: బంజారాల గుడులు, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తామని జాగోబంజారా సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, యాడీబాపుగడ్ దేవస్థాన్ ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు రమావత్ సురేందర్ నాయక్ మహరాజ్ అన్నారు. శ్రీ రామనవమిని పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని కందనెల్లి యాడీబాపుగడ్‌లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బంజారా ధర్మరక్షణ జాగృతి సందేశ్ సభను నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బంజారాలు సుమారు 17 రకాల పేర్లతో పిలువబడుతున్నారని, సుమారు 15 కోట్ల మంది బంజారా జనాభా దేశంలో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంజారా జాతి బిడ్డల అభ్యున్నతికి, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని సూచించారు. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో రమావత్ శాంతిబాయి, జ్యోతిష్య వేదాంతపండితులు ఎన్.జీ.గోపాల్ నాయక్.జగన్.సుజిత్ పాల్గొన్నారు.

■ చలివేంద్రం ప్రారంభం

పరిగి, ఏప్రిల్ 17: శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పరిగిలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం చలివేంద్రాన్ని ఎంపీపీ ఎంపీపీ కరణం అరవిందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీ, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ అనంత్‌రావు, సత్యసాయి సేవా సమితి కార్యకర్తలు శివలింగం, వేణుగోపాల్, విజయసాయి, జ్ఞానేశ్వర్, వాసు దేవరావు, సుజాత, మాధవి, విజయలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పరిగి, ఏప్రిల్ 17 : పరిగిలోని బాలుర హాస్టల్‌లో బుధవారం ఐటీబీపీ పోలీసుల ఆధ్వర్యంలో నవరాత్రి హవన్ పూజ, చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీబీపీ అసిస్టెంట్ కమాండెంట్ సందీప్ కల్‌కల్, డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సంతోష్‌లు పాల్గొని చండీయాగంతోపాటు ఇతర పూజా కార్యక్రమాలు జరిపారు

పని ప్రదేశంలో ఉపాధి కూలీ మృతి

నవాబుపేట, ఏప్రిల్17: పని చేస్తూనే ఉపాధిహామీ కూలీ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కడ్పర్ల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పసుల లక్ష్మయ్య (55) ఉపాధిహామీ కూలీ పనికి భార్య కిష్టమ్మతో కలిసి వెళ్లాడు. అనుకోకుండా పని చేస్తూనే పడిపోయాడు. గమనించిన భార్య కిష్టమ్మ పక్కనే ఉన్న కూలీలకు విషయం చెప్పడంతో వారు గమనించి మృతి చెంది నట్టు నిర్ధారించారు. ఫీల్డ్ అసిస్టెంట్ కంద య్య ఏపీవోకు సమాచారం ఇచ్చారు. దీం ఈ విషయంపై కిష్టమ్మ నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. వీరికి ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

ఇప్పటివరకు రూ.14.31 కోట్లు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 14.31 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ. రెండు కోట్ల 13 వేల విలువజేసే ఇతర వస్తువులు, 20,441.89 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 185 మందిపై కేసులు నమోదు చేసి, 181 మందిని అరెస్టు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 388 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించామన్నారు. 251 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 2,842 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్ రాస్ తెలిపారు. ఎంసీసీ ఉల్లంఘనలపై 5 ఫిర్యాదులు రాగా, ఐదింటిపై చర్యలు తీసుకున్నామన్నారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.28.28 లక్షల నగదు, రూ.4.72లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

వరకట్న వేధింపులు తాళ లేక ఆత్మహత్య

పరిగి, ఏప్రిల్ 17: వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నస్కల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలం నస్కల్ గ్రామానికి చెందిన జైన బేగం, గౌస్‌మియా కూతురు షహీన్‌బేగంను పూడూరు మండలం గొంగుపల్లి గ్రామానికి చెందిన ఎం.డి.రఫీకి ఇచ్చి ఫిబ్రవరి 5వ తేదీన పరిగిలోని ఏబీఎస్ ప్లాజాలో వివాహం జరిపించారు. వివాహ సమయంలో 8 తులాల బంగారం, రూ.8లక్షల విలువ చేసే సామాగ్రి కలిపి మొత్తం సుమారు 16లక్షలు ఇచ్చారు. వివాహం తర్వాత షహీన్‌బేగం తల్లిగారి ఇంటికి వచ్చిన సమయంలో రూ. 2లక్షలు అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త రఫీ, అత్తామామలు సఖినబీ, యూసుఫ్, ఆడపడచు మహబూబ్‌బీ వేధించేవారు. భర్త రఫీ శారీరకంగా సైతం వేధించేవారు. ఈ విషయం పెద్దలకు చెప్పగా పంచాయతీ పెట్టి మాట్లాడదామని చెప్పారు. భర్త రఫీ ఈనెల 12వ తేదీన షహీన్‌బేగంను నస్కల్‌లో తల్లిగారి ఇంటి వద్ద వదిలిపెట్టి వెళ్లాడు. 16వ తేదీ మంగళవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో చదువుకుంటానని మేడ పై గదిలోకి వెళ్లిన షహీన్‌బేగం ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి జైన బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

మహిళను వేధిస్తున్న యువకుడికి ఆరు రోజుల జైలు

నిర్భయంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి: డీసీపీ, కవిత

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): పెండ్లయిన ఓ వ్యక్తి తెలిసిన మహిళ వెంట పడుతూ, ఆమెను వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. అతడిని కోర్టులో హాజరుపర్చగా.. ఆరు రోజుల జైలు శిక్ష విధిస్తూ నాంపల్లి పదకొండో స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెల్లడించిందని హైదరాబాద్ మహిళా భద్రత డీసీపీ కవిత తెలిపారు. డీసీపీ కథనం ప్రకారం.. బాధితురాలికి తెలిసిన వారి ద్వారా కొన్ని రోజుల కిందట ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ పరిచయంతో స్నేహంగా మారి, అప్పుడప్పుడు మాట్లాడుకుంటున్నారు. ఇంతలోనే ఆ వ్యక్తికి వివాహమై, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారనే విషయం బాధితురాలికి తెలిసింది. దీంతో అతడితో దూరంగా, మాట్లాడటం మానేసింది. అయితే, బాధితురాలు తనతో సరిగ్గా మాట్లాడటం లేదంటూ అతడు బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టాడు. రోజు రోజుకు అతడి వేధింపులు పెరిగి, పరిస్థితి చేయి దాటడంతో బాధితురాలు షీ టీమ్స్‌ను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం అతడికి ఆరు రోజుల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పిందని డీసీపీ వివరించారు. అలాగే, మహిళలను వేధిస్తూ.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఓ వ్యక్తి కూడా న్యాయస్థానం మూడు రోజుల జైలు శిక్ష, రూ. 200 జరిమానా విధించిందని డీసీపీ తెలిపారు. ప్రతి మహిళకు షీ టీమ్స్ అండగా ఉంటాయని ఈ సందర్భంగా డీసీపీ కవిత తెలిపారు. నిర్భయంగా బాధితులు షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

సైబరాబాద్‌లో మద్యం పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పరిధిలోని 17 ప్రాంతాల్లో ఎస్ఓటీ బృందాలు దాడులు జరిపి.. రూ.1.93 లక్షల విలువజేసే అక్రమ మద్యం పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం, బుధవారం నిర్వహించిన తనిఖీల్లో ఆర్‌సీపురం, చందానగర్, కొల్లూరు, అత్తాపూర్, మోకిల, పేట్‌బషీరాబాద్, అల్వాల్, సూరారం, జీడిమెట్ల, సనత్‌నగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్ల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రూ.1.93 లక్షల విలువ చేసే మద్యంను ఎస్ఓటీ పోలీసులు పట్టుకుని, స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 17 మందిని అదుపులోకి తీసుకుని, తదుపరి విచారణ నిమిత్తం సంబంధిత పోలీసులకు అప్పగించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657